FRANKLIN TEMPLETON

మన ప్రెసిడెంట్ నుంచి లేఖ 14 మే 2020

విషయం: స్కీమ్ బారోయింగ్, వోటింగ్ ఎక్సర్ సైజ్ మరియు మీ డబ్బు తిరిగి ఇవ్వడంపై తాజా సమాచారం

ప్రియమైన మదుపుదారులకు,

కొన్ని సందర్భాల్లో మిమ్మల్ని చేరుకోవడం ఎంతో కష్టం అనే భావన కలుగుతుంది. మొదటగా, ఆరు స్కీమ్ లను మూసేయాలన్న మా నిర్ణయం తో మీకు కలిగిన నిరాశ, ఆవేదనలకు గాను గాను నేను నా ప్రగాఢ విచారం వ్య క్తం చేస్తున్నాను. ఆరు ఈల్డ్ – ఓరియెం టెడ్ మేనేజ్డ్ క్రెడిట్ స్కీమ్ ల సూట్ ను మూసివేయాలన్న నిర్ణయం తీసుకోవడం ఎంతో కష్టమైంది. అలాంటి పరిస్థితి వస్తుందని మేమెన్నడూ ఊహించలేదు. ఇది మీపై కలిగించిన తీవ్ర ప్రభావాన్ని కూడా మేము గుర్తించాం.

అయితే, ఈ నిర్ణయం వల్ల తక్షణ సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, మీకు, మన యూనిట్ హోల్డర్లకు విలువను మిగిల్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే అందుబాటులో ఉన్నమార్గమని మేము నిజంగా విశ్వ సిస్తున్నాం. సాధ్యమైనంత తక్కువ సమయంలో మదుపుదారులంతా కూడా ఒక నిర్దిష్ట విధానంలో, సమాన న్యాయంతో ఎగ్జిట్ అయ్యేలా చూసేందుకు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ కట్టుబడి ఉంది. మీ డబ్బును తిరిగి ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసేందుకు మేమెంతో కృషి చేస్తున్నాం.

రానున్న ఓటింగ్ ఎక్సర్ సైజ్ అనేది ఆ దిశలో ఒక ముఖ్యమైన అడుగు.

ఈ సందర్భంగా నేను కొంత ముఖ్యమైన తాజా సమాచారాన్ని మీ దృష్టికి తేదలిచాను.

## ఇన్వెస్ట్ చేసిన కంపెనీల నుంచి రీ-పేమెంట్స్ మరియు స్కీమ్ బారోయింగ్స్ రిటర్న్ చేయడం:

మనం ఇన్ ఫ్లోస్ ను క్రమం తప్పకుండా పొందుతామని నేను ధ్రువీకరించదల్చుకున్నాను. ఇప్పటి వరకూ ఇతర అన్ని మెచ్యురిటీలు మరియు ఇతర కమిట్ మెంట్స్ అన్నీ కూడా షెడ్యూల్ ప్రకారం పొందాం. ఈ క్యాష్ ఫ్లోలను మనం కూపన్స్, షెడ్యూల్డ్ మెచ్యురిటీలు, ప్రిపేమెంట్స్ ద్వారా పొందుతున్నాం. మూసివేసిన (వైండింగ్ అప్ చేయబడిన) మన ఫండ్స్ లో కొన్నింటిలో బారోయింగ్ స్థాయిల్లో తగ్గుదలను మనం చూస్తూనే ఉన్నాం.

మేము తెలియజేసిన స్కీమ్ లకు సంబంధించి మెచ్యురిటీ ప్రొఫైల్స్ గురించి మీలో కొందరు ఆందోళన చెందుతున్న సంగతి నాకు తెలుసు. మేము వెల్లడించిన మెచ్యూరిటీ ప్రొఫైల్, ఒక్కో స్కీమ్ కు ప్రత్యేకమైందిగా ఆ సెక్యూరిటీల మెచ్యూరిటీ తేదీ మరియు పుట్/ కాల్ డేట్స్ పై ఆధారపడి ఉంటుంది.

ఏది ఏమైనా, ఒత్తిళ్లతో కూడిన విక్రయాలకు (డిస్ట్రెస్ సేల్స్) వెళ్లకుండా, సాధ్యమైనంత త్వరగా మదుపుదారుల డబ్బులను తిరిగి చెల్లించేందుకు గాను, మెచ్యూరిటీ తేదీ కన్నా ముందే పోర్ట్ ఫోలియో లోని అండర్లయింగ్ అసెట్స్ ను సొమ్ము చేసుకునే అన్ని అవకాశాలను ఈ స్కీమ్స్ పరిశీలిస్తాయి. అండర్లయింగ్ సెక్యూరిటీల యొక్క మెచ్యూరిటీ తేదీల కన్నా ముందుగానే ఈ డబ్బులను తిరిగి చెల్లించాలన్న దిశలోనే ఈ స్కీమ్ లు పయనిస్తున్నాయి.

నిబంధనల ప్రకారం, ఈ స్కీమ్ యూనిట్ హోల్డర్లకు డబ్బు చెల్లించడానికన్నా ముందుగా బారోయింగ్స్ (అప్పులు) తో సహా తన బా ధ్యతలన్నిటినీ (లయబిలిటీస్) తప్పనిసరిగా నెరవేర్చాల్సి ఉంటుంది. అయితే, బారోయింగ్ (అప్పు)లను తిరిగి చెల్లించడం అనేది మదుపుదారుల సొమ్ము (విలువ) ను తినేస్తుంది అనే అపోహపై నేను వివరణ ఇవ్వదలుచుకున్నాను. స్కీమ్ లలో బారోయింగ్ (సెబీ నిబంధనల ప్రకారం జరిగింది)ను ఆ స్కీమ్ కు సంబందించిన లయబిలిటీగా పరిగణిస్తారు. అది ఎయూఎం ను నిర్దేశించేట ప్పుడే సర్దుబాటు చేయడం జరిగింది. దాంతో, పోర్ట్ ఫోలియో విలువ నివేదించబడిన ఏయూఎం కంటే అధికంగా ఉంటుంది మరియు బారో యింగ్ తిరిగి చెల్లింపు అనేది నికర ఏయూఎం ను ప్రభావితం చేయదు.

## ఓటింగ్ ఎక్సర్ సైజ్:

ఈ ఆరు స్కీమ్ ల మూసివేతకు ప్రాధాన కారణం, మీ పెట్టుబడులకు విలువను భద్రపర్చడం మరియు మీ డబ్బును సాధ్యమై నంత త్వరగా తిరిగి చెల్లించడం. యూనిట్ హోల్డర్ ఓటు తో సహా తదుపరి చర్యలు ఇందులో ఉంటాయి. సెబీ (మ్యూచువల్ ఫండ్) రెగ్యులేషన్ 1996 యొక్క 41వ నిబంధన ప్రకారం, తదుపరి చర్య తీసుకునేందుకు ట్రస్టీలకు అధికారం ఇచ్చేందుకు ఈ చర్యలు అవసరమవుతాయి. ట్రస్టీలు ఒకసారి మీ నుంచి ఆథరైజేషన్ పొందిన తరువాత, ఆస్తుల మానిటైజేషన్ మరియు సంబంధిత స్కీమ్ ల నుంచి డబ్బులు చెల్లించడం లాంటివాటితో సహా తదుపరి చర్యలు ప్రారంభమవుతాయి. గమనించాల్సిన ముఖ్యమైన అంశం ఏమిటంటే వోటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయిన తరువాతే పేమెంట్ షెడ్యూల్ / పేఅవుట్స్ అనేవి ఖరారు చేయబడి, అమలు చేయబడుతాయి.

మన ట్రస్టీలు ఈ పోర్ట్ ఫోలియోల లిక్విడేషన్ లో సహాయం చేసేందుకు గాను స్వతంత్ర సలహాదారులను కూడా నియమిస్తున్నారు. మా తక్షణ ప్రాధాన్యం అంతా కూడా ఓటింగ్ ప్రక్రియకు సిద్ధం కావడం మరియు మీరు ఓటు వేసేందుకు వీలుగా దాన్ని సాధ్యమై నంత సౌకర్యవంతమైందిగా మరియు సులభమైందిగా చేయడంపైనే ఉంటుంది.

రానున్న కొన్ని రోజుల్లో మా ట్రస్టీలు మూసివేయబడిన ఈ ఆరు స్కీముల్లోని మదుపుదారులకు, 'ఓటింగ్ ప్రాసెస్' కు సంబంధిం చిన 'నోటీస్' ను ఇమెయిల్ చేస్తారు. ప్రతి స్కీమ్ కు ఈ నోటీస్ విడిగా పంపించబడుతుంది. ఈ ఆరు స్కీమ్ లలో ప్రతీ దానికీ ఓ టింగ్ విడిగా నిర్వహించబడుతుంది. మరో విధంగా చెప్పాలంటే, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ స్కీమ్ లలో (మూసివేయడిన ఆరు స్కీమ్ లకు సంబంధించి) ఉన్న మదుపుదారు తాము పెట్టుబడి పెట్టిన ప్రతీ స్కీమ్ కు సంబంధించి వేర్వేరుగా ఓటు వేయవలసి ఉంటుంది.

ఓటింగ్ కసరత్తుకు సంబంధించి ఉన్న కొన్ని అపోహలను కూడా నేను దూరం చేయదలుచుకున్నాను. 'నెగటివ్' అని ఓటింగ్ చే యడం ద్వారా వైండింగ్ అప్ (మూసివేత) తలకిందులవుతుందని, ఈ ఆరు స్కీములు తిరిగి రిడెంప్షన్ మరియు సబ్ స్క్రిప్షన్ ప్రక్రియలను పునరుద్ధరిస్తాయని కొంతమంది మదుపుదారులు భావిస్తున్నారు. అది నిజం కాదు. ఓటింగ్ ఉద్దేశం ఏంటంటే, నిబంధ నలకు అనుగుణంగా స్కీమ్ యొక్క అసెట్స్ డిస్పోజల్ (ఆస్తుల విక్రయం) కు మరియు అలా వచ్చిన మొత్తాన్ని యూనిట్ హోల్డ ర్లకు పంపిణీ చేసేందుకు ట్రస్టీలకు అధికారం అప్పగించడం (ఆథరైజేషన్) మాత్రమే.

స్కీమ్ ఆస్తులు విక్రయించేందుకు ముందుకు వెళ్లడానికి ట్రస్టీలకు గనుక ఈ అధికారం (ఆథరైజేషన్) లేకుంటే అలాంటి ఆస్తులను విక్రయించడం మరియు వచ్చిన మొత్తాన్ని పంపిణీ చేసే ప్రక్రియలో మరింత జాప్యం చోటు చేసుకుంటుంది. అందువల్ల... మీరు తీసుకునే నిర్ణయానికి మార్కెట్ ఊహాగానాలు లేదా వదంతులను ఆధారం చేసుకోవద్దని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

మా నిర్ణయాన్ని వివరంగా అర్థం చేసుకునేందుకు సమయం వెచ్చించాల్సిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. లేదంటే మీ సలహాదారుతో మాట్లాడాల్సిందిగా లేదా ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే మాతో మాట్లాడాల్సిందిగా నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

ఆరు స్కీమ్ ల మూసివేత (వైండింగ్ అప్) కు సంబంధించి మరింత సమాచారం కోసం click here

## మీ డబ్బును తిరిగిచెల్లించడం

మూసివేత ప్రక్రియ సందర్భంగా ఎంత తరుచుగా వీలైతే అంతగా మీతో కమ్యూనికేట్ చేయడం ద్వారా మేము మీతో పారదర్శకంగా వ్యవహరించేందుకు మరియు మీ ప్రశ్నలు, సందేహాలు అన్నిటిపై స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. సోషల్ మీడియా ద్వారా లేదా మా కాల్ సెంటర్ ద్వారానైనా...మీ సందేహాలన్నిటికీ సమాధానమిచ్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం. మీ సందేహనివృత్తి కోసం ఒక FAQ document ను కూడా మేము అందిస్తున్నాం.

ఈ నిర్ణయం, గత 25 ఏళ్లుగా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మేం సాధించుకున్న మా పేరుప్రతిష్టలను ప్రభావితం చేస్తుందనే విషయం నాకు తెలుసు. మా పేరు ప్రతిష్టలను మరియు మా వ్యాపారాన్ని పణంగా పెట్టి కూడా మేము ముందుకు వెళ్తున్నాం. అందుకు కారణం మీ విలువ ను కాపాడేందుకు మేము సరైన దిశలోనే వెళ్తున్నామని మేము విశ్వసించడమే. భారతదేశం పట్ల మరియు మా ఇన్వెస్టర్ల పట్ల మా కట్టుబాటు చెక్కుచెదరదు. ఇప్పుడు మా దృష్టి అంతా కూడా ఈ కష్టకాలంలో సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో మదుపు దారులంద రికీ సాధ్యమైనంత గరిష్ఠ మొత్తాలను అందించడంపైనే ఉంది.

మా బ్రాండ్ పేరు ప్రఖ్యాతులను పునర్ నిర్మించుకునేందుకు మరియు మీ విశ్వాసాన్ని తిరిగిపొందేందుకు ఇది ఒక్కటే మార్గమని మేం భావిస్తున్నాం. ఓటింగ్ కసరత్తు ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయ్యేందుకు నేను ఎదురుచూస్తున్నాను. తద్వారా మనం, మన వెబ్ సైట్ లో పోస్ట్ చేసిన విధంగా ఫండ్స్ యొక్క మెచ్యూరిటీ ప్రొఫైల్ ను బట్టి, మన ఫండ్స్ లో కొన్నిటిలో డబ్బులను తిరిగి ఇవ్వడాన్ని ప్రారంభించ వచ్చు.

మీకు అవసరమైన మరింత సహాయం కోసం మా డెడికేటెడ్ హెల్ప్ లైన్ ను 1-800-258-4255 లో లేదా 1-800-425-4255 లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్యకాలంలో సోమవారం నుంచి శనివారం దాకా సంప్రదించవచ్చు. లేదా మీరు మాకు service@franklintempleton.com కు మెయిల్ చేయవచ్చు.

మీ అన్ని ప్రశ్నలకూ సమాధానం ఇచ్చేందుకు నా జట్టు మరియు నేను ఇక్కడ ఉన్నాం. కొద్ది పాటి జాప్యం జరిగినప్పటికీ మేము మీ సందేహాలను తీరుస్తాం.

ధన్యవాదాలు

మీ విధేయుడు

**సంజయ్ సప్రే**

**ప్రెసిడెంట్**

**ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ అసెట్ మేనేజ్ మెంట్ (ఇండియా) ప్రై.లి.**

**అస్వీకరణ**

**ఈ సమాచారంలోని విషయం ప్రతీ ఒక్క వస్తు సంగతికి సంబంధించి సంపూర్ణ ప్రాతినిథ్యం వహించదు మరియు ఇది సమాచారం తెలియజేసే నిమిత్తం మాత్రమే. ఈ కమ్యూనికేషస్ లోని ప్రకటనలు / అభిప్రాయాలు / సిఫారసులలో 'ఉండొచ్చు' , ''భావిస్తు న్నాం' , ''బహుశా' , ''విశ్వసిస్తున్నాం' మరియు అదే విధమైన వ్యక్తీకరణలతో ఉండే పదాలు లేదా పదబంధాలు అ న్నీ కూడా 'ఫార్వర్డ్ – లుకింగ్ స్టేట్ మెంట్స్. (అంచనాలు, సాధ్యపడే అవకాశాలకు సంబంధించిన అంశాలు మాత్రమే). మా అంచనాలతో ముడిపడిన రిస్క్ లేదా అనిశ్చితిలు కారణంగా, అవి మాత్రమే గాకుండా సేవలు మరియు / లేదా పెట్టుబడులపై ప్రభావం కల్పించే అంశాలైన మార్కెట్ రిస్క్ కు ఎక్స్ పోజ్ కావడం, భారతదేశంలో మరియు అంతర్జాతీయంగా వివిధ దేశాల్లో సాధారణ ఆర్థిక మరియు రాజకీయ పరి స్థితుల కారణంగా వాస్తవ ఫలితాలు ఈ ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్ మెంట్స్ లో సూచించిన దానికి భిన్నంగా కూడా ఉండవచ్చు. ఈ సమాచారం తేదీ తరువాత ఈ సెక్యూరిటీను ప్రభావితం చేసే విధంగా మార్పులు చోటు చేసుకునే అవకాశం కూడా ఉంది. ఈ స్కీమ్ లలో పెట్టుబడులకు సంబంధించి ఏఎంసీ, ట్రస్టీ, వారి అసోసియేట్స్, ఆఫీసర్లు లేదా సిబ్బంది లేదా హోల్డింగ్ కంపెనీలు ఏవీ కూడా ఈ పెట్టుబడులపై ఏ విధమైన ప్రతిఫలం లేదా ఇన్వెస్ట్ మెంట్స్ పై ఆదాయంపై హామీ ఇవ్వవు. పెట్టుబడికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకునేందుకు గాను దయచేసి స్కీమ్ ఇన్ఫర్మేషస్ డాక్యుమెంట్ ను జాగ్రత్తగా చదవండి మరియు మరిన్ని వివరాల కోసం మా website http://www.franklintempletonindia.com ను సందర్శించగలరు.**

**మ్యూచ్ వల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్ లకు లోబడి ఉంటాయి, స్కీమ్ కు సంబంధించిన పత్రాలన్నింటినీ జాగ్రత్తగా చదవండి**